



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
శనివారం 17 మే 2025 పేజీలు 8





పాకిస్థాన్ మన దేశంలోకి వచ్చి కొడితే..

## మనం వారి ఇళ్లలోకి వెళ్లి కొడతాం

- దేశాభివృద్ధిని చూసి ఓర్వలేకే పాకిస్థాన్ ఉగ్రవాదులతో దాడులు చేయిస్తోంది
- శాంతివచనాలు వారికి పనికి రావు... ఇక పాకిస్థాన్ ఆటలు సాగవు
- క్లిష్ట పరిస్థితుల్లో మనమంతా సైన్యానికి మేమున్నామన్న ధైర్యం ఇవ్వాలి
- సైన్యాన్ని కించపరచే సూడో సెక్యులరిస్టుల నోరు మూయించాలి
- సెలబ్రిటీలు వినోదాన్ని మాత్రమే పంచుతారు... దేశాన్ని నడపరు
- విజయవాడ తిరంగా ర్యాలీలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ : 'భారత దేశ అభివృద్ధిని చూసి ఓర్వలేకే పాకిస్థాన్ ఉగ్రవాదులను పెంచి పోషించి దాడులకు పాల్పడుతోంద'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. 1947లో దేశ విభజన జరిగిన నాటి నుంచి దేశం ఏనాడు ప్రశాంతత చూసింది లేదన్నారు. శాంతి.. శాంతి అంటూ వల్లించే శాంతి వచనాలు వారికి పని చేయవన్నారు. ఇప్పటి వరకు సహనంతో మా చేతులు కట్టేశారు. ఇక పాకిస్థాన్ ఆటలు

2

ఉగ్రవాదంపై పోరాడుతున్న సైనికులకు

## నా సెల్యూట్

- అన్ని రంగాల్లో దేశం దూసుకుపోతోందనే అసూయతో కుట్రలు
- భారత్‌పైకి ఉగ్రవాదులు కన్నెత్తి చూడకుండా సైన్యం జవాబిచ్చింది
- మనదేశ బలం, బలగం సాయుధ దళాలే
- ఉగ్రవాదంపై ప్రధాని మోదీ రాజీలేని పోరాటం
- సీఎం చంద్రబాబు నాయుడు

తిరుపతమ్మ తల్లి ఆలయంలో

## ఆగని అరాచకాలు

సమయపాలన లేని అధికారులు.. పట్టించుకోని ఉన్నత అధికారులు...
భక్తుల నిలువు దోపిడీని ..... నిలువరించే అధికారి ఎవరు.....?
కింద స్థాయి సిబ్బంది కనుసన్నల్లో పాట దారులు దోసుకుంటున్నారు



వివరాలు 8లో



## కోలాహలంగా..

తెలుగు రాష్ట్రాల స్థాయి పశు ప్రదర్శన, బండి లాగుడు పోటీలు

**నందిగామ, మే 16, మేజర్ న్యూస్:** మండలం లింగాలపాడు శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి తిరునాళ్ల పురస్కరించుకొని గ్రామంలోని జిల్లా పరిషత్ ఆవరణలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో పశు ప్రదర్శన బండలాగుడు పోటీలు కొనసాగుతున్నాయి, శుక్రవారం సాయంత్రం జూనియర్ ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలను మండల టీడీపీ ఉపాధ్యక్షుడు ఉమ్మనేని విక్రం ప్రారంభించారు. 8 జతలు పాల్గొన్న జూనియర్ ఎడ్లకు 17 క్వింటాల50 కేజీల బరువుతో బండ లాగుడు పోటీలను పలు గ్రామాల నుండి ప్రజలు రైతులు పెద్ద సంఖ్యల తరలివచ్చి తిలకించారు.. గురువారం రాత్రి న్యూ క్యాటగిరి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీల్లో పలనాడు జిల్లా కోసూరు మండలం ఉటయ్యందన గ్రామం సంపటం వీర బ్రహ్మనాయుడు ఎడ్ల జత 3823 దూరం లాగే మొదటి స్థానంలోనూ, తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం హుజూర్నగర్ గ్రామానికి చెందిన జక్కుల సహస్ర యాదవ్ కోదాడ మండలం కోదాడ గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ కంబైన్ ఎడ్ల జత 3559 అడుగుల దూరం లాగే రెండో స్థానంలోనూ, తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మేడ్చల్ మండలం తుర్కాంపల్లి గ్రామానికి చెందిన డి రోహన్ బాబు 3505 అడుగుల దూరంలాకి మూడో స్థానంలో నిలిచాయి. కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలం చిన్న పులి పాత గ్రామం కృష్ణాజిల్లా గన్నవరం మండలం ఎం పల్లి గ్రామం

మిగతా 2లో...

పది, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలకు

## అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహాం

వివరాలు 2లో...

# పరిశ్రమల ఆర్థిక ప్రక్రియ క్రమబద్ధీకరణ, అభివృద్ధిపై నిపుణులతో నేడు సెమినార్




**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ ఎమ్ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిశ్రమల ఆర్థిక ప్రక్రియ క్రమబద్ధీకరణ, అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటుకు ప్రఖ్యాత నిపుణులచే శనివారం ఆటోనగర్ లోని ఆంధ్ర ప్రదేశ్ ఎం ఎస్ ఎం ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ హాల్లో సెమినార్ నిర్వహించ నున్నట్లు గౌరవ అధ్యక్షుడు బాయన వెంకట్రావు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో పరిశ్రమల నిర్మించేందుకు, అభివృద్ధికై అనేక ప్రాంతాలలో క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ సెంట్రల్ గవర్నమెంట్ అండ్ స్టేట్ గవర్నమెంట్ అభివృద్ధికి పెద్దపీట వేసిన తరణములో ప్రస్తుతం ఉన్న ఇండస్ట్రియల్ లిస్ట్ అందరూ ఫైనాన్షియల్గా స్ట్రాంగ్గా, ఏ విధమైన బ్యాంకు సదుపాయాలు, సెంట్రల్ గవర్నమెంట్ స్టేట్మెంట్ యొక్క రాయితీలు, ఆర్థికపరమైన క్రమబద్ధీకరణ గూర్చి తెలుసుకునేందుకు, పారిశ్రామికుల అందరిని సమాయత్త పరిచి ముఖ్యమైన ఫైనాన్షియల్ డిస్సిప్లిన్, డెవలప్మెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ ముఖ్యమైన ఈ సెమినార్ ఏర్పాటు చేయడమైనది ఫైనాన్షియల్ డిస్ప్లే బిజినెస్ వాల్యూ లో అనుభవం కలిగిన ప్రఖ్యాత ఇండస్ట్రీలేట్ 1.యు. శ్రీనివాసమూర్తి( ఇంటిగ్రేటెడ్ క్లీనర్రూమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ చైర్మన్, హైదరాబాద్, 2. చార్టెడ్ అకౌంట్. విరంచిలోల ( ఎమ్మెస్ కేపి అండ్ అసోసియేట్స్ బెంగళూరు, ఈ సెమినార్ కి విచ్చేస్తున్నట్లు బాయన వెంకటేశ్వర రావు వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న ఇండస్ట్రీలు అందరూ వినియోగించుకొని వారి వారి అభిప్రాయాలు వారికి ఉన్న డౌట్స్ ని చర్చించి పూర్తి వివరణ తెలుసుకోవచ్చని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి పరుగులు తీస్తున్న ఈ సమయములో ఇండస్ట్రియల్ అందరూ అందిపుచ్చుకొని వినియోగించుకోవాలంటే ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి దుర్గాప్రసాద్ ఎం ఎస్ ఎం ఈ ప్రెసిడెంట్, పర్వతనేని రవికుమార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, వై మధు మూర్తి ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఎమ్మెస్ రామచంద్రరావు జనరల్ సెక్రెటరీ ఈ కార్యక్రమంలో పాల్గొని శనివారం జరగబోవు సెమినార్కి అందరు విచ్చేయాలని వివరించారు.

# ఫ్రైడేతో మలేరియా డెంగ్యూ దూరం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** జాతీయ డెంగ్యూ దినోత్సవం ఫ్రై డే డ్రై డే పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద డెంగీ నివారణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఇంటి లోపల, పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో లార్వా గుర్తింపు నిర్వహించి, వ్యాధుల సంక్రమణ పై అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులకు కారకాలైన దోమల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వ్యాప్తికి కారకాలైన దోమల ప్రబల కుండా వాటి వ్యాప్తిని అరికట్టాలన్నారు మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు,పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని కమిషనర్ అన్నారు. దోమల రకాలు, జీవిత చరిత్ర, వాటి నివారణకు తీసుకునే చర్యలు,దోమల నివారణకు ఉపయోగించే యంత్ర సామాగ్రి, డ్రోన్లు కటింగ్ మిషన్లు తదితర సామాగ్రి ప్రదర్శనను పరిశీలించారు. సమావేశంలో ప్రజలతో దోమల నివారణకు తీసుకునే చర్యలు, డ్రైడే ఫ్రైడే కార్యక్రమ



ఆవశ్యకత, ధృడ సంకల్పంతో మలేరియా, డెంగ్యూ పారద్రోలతాం అని ప్రతిజ్ఞ, నినాదాలు చేయించారు. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం దానిలో ప్రజలందరూ భాగస్వామ్యులు అవ్వడం ద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు మనమందరం కంకణ బద్దులై ఉండాలని, అధికారులు, యంత్రాగం సమర్దవంతంగా కార్యక్రమం అమలుచేసి ప్రజల్లో మార్పు తీసుకురావడం ద్వారా ఈ వ్యాధులు నుండి రక్షణ పొందవచ్చును అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. యం సుహాసిని, నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్య నాయక్, అధికారులు, సిబ్బంది,హెల్త్ అసిస్టెంట్లు,ఏ.ఎన్.ఏమ్ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, డ్రంక్ అండ్ డ్రైవ్, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ కేసులు, రహదారులపై బ్లాక్ స్పాట్లకు తీసుకున్న చర్యలు, రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలపై జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) కమిటీలోని అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలు పాటించే విధంగా వాహన చోదకులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించే విధంగా పోలీసులు చూడాలని, అది పాటించని వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.2025 ఏప్రిల్ నెలలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో మొత్తం 64 రోడ్డు ప్రమాదాలు సంభవించగా, వాటిలో 33 మరణాలు, 71 మంది గాయాలపాలయ్యారని, అత్యధికంగా జాతీయ రహదారులపై 23, రాష్ట్ర రహదారులు 3, ఇతర రహదారులపై 7 మరణాలు సంభవించినట్లు అధికారులు వివరించారు.జంక్షన్లు, హైవే నుండి సర్వీస్ రోడ్లు వద్ద స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి సత్వర చికిత్స అందజేసి మరణాల సంఖ్య తగ్గేలా చర్యలు చేపట్టాలన్నారు.సమావేశంలో జిల్లా రవాణా అధికారి బి ఎస్ ఎస్ నాయక్, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లోకేష్, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్ కుముదిని సింగ్, వైద్య ఆరోగ్య, జాతీయ, రాష్ట్ర రహదారులు, ఏపీఎస్ఆర్టీసీ, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అప్రకటిత విద్యుత్ కోతలతో గుడ్లవల్లేరులో తీవ్ర యిబ్బందులు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** విద్యుత్ కోతలతో గుడ్లవల్లేరు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వేసవి ఉక్కపోతలతో, కరెంటు బిల్లుల మోతలతో అల్లాడుతున్న ప్రజలను వేళాపాళాలేని అప్రకటిత విద్యుత్ కోతలు మరింత యిబ్బందులకు గురిచేస్తున్నాయి. వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో పగటివేళల్లో చిన్న పిల్లలు, వృద్ధుల పరిస్థితి దయనీయంగావుంది. రాత్రి సమయాల్లో సైతం ఎప్పుడుపడితే అప్పుడు కోతలు విధించడంతో ప్రజలు దోమలపోటు తట్టుకోలేక పోతున్నారు. గత నెలరోజులకుపైగా గంటగంటకు పది నుండి పదిహేను నిమిషాలపాటు ఇష్టానుసారంగా కోతలు విధించడంపై ప్రజలు మండిపడుతున్నారు. అదేవిధంగా అప్రకటిత విద్యుత్ కోతలతో వినియోగదారులైన ప్రజలను తీవ్ర యిబ్బందులకు గురిచేస్తున్న విద్యుత్ అధికారుల వైఖరిపై అసహనం వ్యక్తం అవుతోంది. ఏదిఏమైనా గుడ్లవల్లేరు మండల విద్యుత్ శాఖ అస్తవ్యస్త కోతలపై మండల అధికారులు దృష్టి సారించాలని ప్రజానీకం కోరుతోంది.

## కిషోర్ వికాస్ కార్యక్రమం నిర్వహణ



**పెదపారుపూడి మే 16 మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెదపారుపూడిలోని అంగన్ వాడి – 3 సెంటర్లో శుక్రవారం కిషోర్ వికాస్ కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనతకు గురికాకుండా ఉంటారని, తక్కువ ఖర్చుతో ఉండే ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ ఫ్రూట్స్ అన్నీ కూడా తీసుకోవడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని ఈ సందర్భంగా సూపర్వైజర్ అరుణకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ నాగలక్ష్మి, ఏఎన్ఎం వాణి ఆశా వర్కర్, వివో అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇమ్మర్సివ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన శామ్‌సంగ్ గ్యాలక్సీ ఎంపవర్డ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, భూటాన్‌లోని మారుమూల ప్రాంతాల నుండి ప్రగతిశీల విద్యావేత్తలను దాని వృద్ధి చెందుతున్న కమ్యూనిటీలోకి స్వాగతిస్తోంది. కమ్యూనిటీ నేతృత్వంలో 'గ్యాలక్సీ ఎంపవర్డ్' పేరుతో రూపుదిద్దుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమం, విద్యా రంగంలో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు, నిర్వాహకులకు సాధికారత కల్పించడం ద్వారా విద్యలో గణనీయమైన మార్పును తీసుకురావడంపై దృష్టి సారిస్తుంది. శామ్‌సంగ్, భూటాన్‌లోని మారుమూల, వెనుకబడిన కమ్యూనిటీలలో సేవలందిస్తున్న విద్యావేత్తల కోసం 'గ్యాలక్సీ ఎంపవర్డ్' ఇమ్మర్షన్ ప్రోగ్రామ్‌ను గురుగ్రామ్‌లోని దాని ఎగ్జిక్యూటివ్ బిజినెస్ సెంటర్ లో నిర్వహించింది. ఈ ప్రోగ్రామ్‌లో, ఉపాధ్యాయులు గెలాక్సీ పర్యావరణ వ్యవస్థలోని గ్యాలక్సీ స్మార్ట్‌ఫోన్‌లు, గ్యాలక్సీ బుక్‌లు, టాబ్లెట్‌లు, ఫ్లిప్‌బోర్డ్‌లు, డిస్‌ప్లేలతో ఆచరణాత్మక అనుభవాన్ని పొందారు.

## పదో తరగతి రీవెరిఫికేషన్, రీకౌంటింగ్ ఫలితాల విడుదల

**విజయవాడ, మేజర్ న్యూస్ :** మార్చి 2025లో నిర్వహించిన పది పబ్లిక్ పరీక్షల ఫలితాలు 23.04.2025న విడుదల చేసిన విషయం అందరికీ తెలిసిందే. అనంతరం, రీ–వెరిఫికేషన్, రీ–కౌంటింగ్ దరఖాస్తులు పాఠశాలల లాగిన్‌లో 24.04.2025 నుండి 01.05.2025 వరకు అందుబాటులో ఉంచబడ్డాయి. దీనికి సంబంధించి 66,421 జవాబు పత్రాలు రీ–వెరిఫికేషన్, రీ–కౌంటింగ్ కోసం విద్యార్థులచే దరఖాస్తు చేశారు. 66,421 జవాబు పత్రాలలో, మొత్తం 47,484 జవాబు పత్రాల ఫలితాలు శుక్రవారం విడుదల చేసినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డా. కె.వి.శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన ఫలితాలు కూడా త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. ఈ రీ–వెరిఫికేషన్, రీ–కౌంటింగ్ ఫలితాలు పాఠశాలల లాగిన్‌లో అందుబాటులో ఉంచబడతాయి. సంబంధిత ప్రధానోపాధ్యాయులు వాటిని డౌన్‌లోడ్ చేసి, ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసిన వెంటనే సంబంధిత విద్యార్థులకు సాఫ్ట్‌కాపీ/హార్డ్‌కాపీ రూపంలో అందజేయాలని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డా. కె.వి.శ్రీనివాసులు రెడ్డి కోరారు.

## ఆపరేషన్ సింధూర్ తిరంగా యాత్ర విజయవంతంగా చెయ్యాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు "ఆపరేషన్ సింధూర్ తిరంగా ర్యాలీ" లో పాల్గొంటున్న సందర్భంగా, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర శనివారం రాత్రి, శుక్రవారం ఉదయం ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం ను పరిశీలించారు. కార్యక్రమం నిర్వాణ బాధ్యతలను అధికారులకు ఆదేశిస్తూ, నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని ప్రజలకు త్రాగునీటి, మజ్జిగ సౌకర్యాలను కల్పించాలని, తాత్కాలిక మరుగుదొడ్లు స్టేడియంలోపల, ర్యాలీ చేసే దారిలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం అయిన వెంటనే పారిశుధ్య నిర్వహణ పక్కగా జరగాలని, జాతీయ జెండా గౌరవానికి భంగం కలగకుండా పారిశుధ్య నిర్వహణ లో జాగ్రత్తలు వహించాలని అధికారులను ఆదేశించారు.

## నాని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పామర్రు మండల కార్యదర్శి ఈడే నాని తండ్రి వెంకటేశ్వరరావు ఇటీవల మరణించగా వారి కుటుంబసభ్యులను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరామర్శించారు. జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ తో కలిసి ఆయన నాని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంతానోత్పత్తిపై అవగాహనను ప్రోత్సహించడానికి 'ఒయాసిస్ జననీ యాత్ర'








**విజయవాడ, మే 16, మేజర్ న్యూస్ :** మే నెలను మాతృత్వ మాసంగా జరుపుకోవడానికి, భారతదేశపు అత్యంత నమ్మకమైన ఫెర్టిలిటీ ఎక్స్పర్ట్ అయిన ఒయాసిస్ ఫెర్టిలిటీ వారు ఈ మదర్స్ డే రోజున విజయవాడ నుండి మొదలుపెట్టి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అంతటా 30 రోజుల పాటు, 30-పట్టణాలలో జర్నీ అనే ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించింది. ఒయాసిస్ జనని యాత్ర బస్సును ముఖ్య అతిథిగా విజయవాడ-తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య ఎం, ఒయాసిస్ ఫెర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట సుజాత వెల్లంకి, ఇతర ప్రముఖులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో సంతానోత్పత్తి రేటు 1.7 కు పడిపోవడంతో- థ్రెషోల్డ్ 2.1 కంటే తక్కువగా ఉండటంతో, వంధ్యత్వం పెరుగుతుండడం, ఇంకా పూర్తిగా పట్టించుకోని ప్రజారోగ్య సమస్యగా మారింది. చాలా కుటుంబాలకు, సంతానోత్పత్తి చికిత్సను పొందడం అంటే దూరంగా ఉండే సిటీలకు ప్రయాణించడం, ఇది ఆర్థిక సమస్యను మాత్రమే కాకుండా భావోద్వేగ, లాజిస్టిక్ సమస్యలను కలిగిస్తుంది. ప్రత్యేకించి చికిత్స చాలా నెలలు ఉన్నప్పుడు చాలా సమస్యలు ఉంటాయి. అదే ఇంటికి దగ్గరగా అందుబాటులో మంచి-నాణ్యత గల సంతానోత్పత్తి సంరక్షణ ఉండాల్సిన అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ఇంకా చెప్పాలంటే, "ఒయాసిస్ జననీ యాత్ర"లో, పిల్లలు లేకపోవడం సమస్యను పట్టించుకోకపోవడానికి గల కారణాలు, మంచి జీవనశైలికి మారాల్సిన అవసరం గురించి కమ్యూనిటీలకు అవగాహన కల్పించడానికి ఉద్దేశించిన ఒక మంచి అవగాహన కార్యక్రమం ఇది. హైదరాబాద్ నుంచి ద్వితీయ, తృతీయ చిన్నపాటి పట్టణాలకు ప్రయాణించే అత్యాధునిక మొబైల్ ఫెర్టిలిటీ క్లినిక్ లాంటిది, పునరుత్పత్తి ఆరోగ్యం గురించి ముఖ్యమైన విషయాలను మన ముందుకు తీసుకువస్తుంది. ఇందులో అనుభవజ్ఞులైన సంతానోత్పత్తి నిపుణులతో ఉచిత సంప్రదింపులు, మహిళలకు ఉచిత ఎఎంహెచ్, హిమోగ్లోబిన్ పరీక్ష, ఉచిత వీర్యం విశ్లేషణ, సురక్షితమైన, పరిశుభ్రమైన సాంపిల్ కలెక్షన్ జోన్‌లను కలిగి ఉంటుంది. మరీ ముఖ్యంగా, ఇది సంతానోత్పత్తి లోపాన్ని తగ్గించే ఇంటరాక్టివ్ ఎడ్యుకేషనల్ సెషన్లను నిర్వహిస్తుంది, అందరికి ఉండే అపోహలను తొలగిస్తుంది, వయస్సు, ఒత్తిడి, ఆహారం, నిద్రలో లోపం, పర్యావరణలో విషప్రభావాలు వంటివి సంతానోత్పత్తి ఆలస్యమవ్వడానికి ఉన్న కారకాల గురించి అవగాహనను అందిస్తుంది. ఈ ఆధునిక ప్రపంచంలో ఒత్తిడి, కదలకుండా ఉండే జీవనశైలి, పోషకాహారం లోపం, కాలుష్య కారకాలను ఆహారంగా తీసుకోవడం, డిజిటల్ వస్తువులను అతిగా వాడటం వల్ల పురుషులలో సంతానోత్పత్తి లోపం గణనీయంగా పెరగడానికి ఉన్న కారణాలలో ఒకటి. దాదాపు 40-50% సంతానోత్పత్తి లోపం కేసులలో మగవారే కారణం అయినప్పటికీ వారికి వంధ్యత్వం గురించి సరిగా అర్థం కాలేదు, సమాజంలో పాతుకుపోయిన అపోహలు వల్ల, అవగాహన లేకపోవడం వల్ల వారు ఆ సమస్యను అలాగే పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. సైన్స్-ఆధారిత సమాచారాన్ని నేరుగా అందరికి తెలియజేయడం ద్వారా, ఒయాసిస్ జననీ యాత్ర సంతానోత్పత్తి లోపం చుట్టూ నిశ్శబ్దాన్ని విచ్ఛిన్నం చేయడానికి, దీర్ఘకాలిక అపోహలను తొలగించడానికి, పురుషులు, మహిళలు ఇద్దరూ పునరుత్పత్తి ఆరోగ్యంపై మంచి అవగాహన పొందడానికి ప్రయత్నిస్తుంది- ముఖ్యంగా జీవనశైలి సంబంధిత సంతానోత్పత్తి లోపం క్రమంగా పెరుగుతున్న సమయంలో మంచి సహకారాన్ని ఇస్తుంది. ప్రభుత్వ సంస్థలతో బలమైన సహకారం ద్వారా, ఈ ప్రయత్నం మంచి మంది అధునాతన సంతానోత్పత్తి పరిష్కారాలు ఆదోని వంటి చిన్న చిన్న ప్రాంతాలకు చేరేలా చూడటం లక్ష్యంగా పెట్టుకుంది, ఇక్కడ వారికి చికిత్స అందుబాటులో ఉంచడం, అవగాహన అందించడం ముఖ్య లక్ష్యంగా ఉన్నది. అత్యాధునిక మొబైల్ ఫెర్టిలిటీ క్లినిక్ ను ప్రారంభించడంతో పాటు, వంధ్యత్వం గురించి అవగాహన పెంచడానికి, అధునాతన, సైన్స్ ఆధారిత సంతానోత్పత్తి చికిత్సలు, సంరక్షణకు ఉన్న మంచి ఆప్షన్ ల ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి రూపొందించిన వాకథాన్ కూడా ఈ కార్యక్రమంలో ఉంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కుటుంబాలు, మహిళా బృందాలు, ఆరోగ్య సంరక్షణ నిపుణులతో సహా స్థానిక సమాజంలోని వివిధ వర్గాల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజలు పాల్గొనేలా ఒక శక్తివంతమైన వేదికగా పనిచేస్తూ, వాకథాన్ అర్థవంతమైన విషయాలను ప్రేరేపించడానికి, దీర్ఘకాలిక సమస్యలను సవాలు చేయడానికి, పునరుత్పత్తి ఆరోగ్యం చుట్టూ మరింత బహిరంగంగా పూర్తీ సమాచారంతో కూడిన సంభాషణను పెంపొందించడానికి సహాయపడింది. సంతానలేమిపై ప్రజల్లో అవగాహన కల్పించే మంచి లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి, ఈ కార్యక్రమానికి గద్దె రామ్మోహన్ రావు, విజయవాడ-తూర్పు ఎమ్మెల్యే,, డాక్టర్ త్రిపుర, డాక్టర్ వెల్లంకి శ్రీదేవి, డాక్టర్ సోమలత, విజయవాడ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇంకా ఇరువురు ప్రముఖులు హృదయపూర్వక సందేశాలతో సభనుద్దేశించి ప్రసంగించారు, అందుబాటులో ఉన్న అధునాతన సంతానోత్పత్తి సంరక్షణ యొక్క అవసరం గురించి ఉద్వేగభరితంగా మాట్లాడారు. వంధ్యత్వం చుట్టూ ఉన్న సామాజిక నిషేధాలను విచ్ఛిన్నం చేయడంలో, వ్యక్తులు, జంటలు సరైన సమయంలో వైద్య సహాయం పొందడానికి సాధికారత కల్పించడంలో ఆవిష్కరణ, సైన్స్ ఆధారిత పరిష్కారాల ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహనరావు, విజయవాడ-తూర్పు ఎమ్మెల్యే మాట్లాడుతూ, "సంతానోత్పత్తి గురించి అవగాహన పరిమితంగా ఉంది, ముఖ్యంగా అపోహలు, తప్పుడు నమ్మకాలు కొనసాగుతున్న వెనుకబడిన ప్రాంతాలలో. అత్యంత అవసరమైన వారికి నమ్మకమైన వైద్య మార్గదర్శకత్వం, మద్దతును అందించడం ద్వారా ఈ అంతరాన్ని తొలగించడానికి ప్రారంభమైన ఈ ఒయాసిస్ జననీ యాత్రలో భాగం కావడం నాకు సంతోషంగా ఉంది. బహిరంగ సంభాషణలను ప్రోత్సహించడం ద్వారా, దీర్ఘకాలిక అపోహలను తొలగిస్తూ, ఈ ప్రచారం జంటలకు మాతృత్వానికి అందించడంలో సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది."ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య ఎం మాట్లాడుతూ, "సంతానోత్పత్తి సవాళ్లు యువతను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి, తరచుగా జీవనశైలి కారకాలు, ఆలస్యం కుటుంబ నియంత్రణ కారణంగా. అనేక టైర్ 2, 3 పట్టణాలలో, తక్కువ అవగాహన ఉండడం, ప్రత్యేక సంరక్షణకు, రోగ నిర్ధారణలో ఆలస్యం, చికిత్స ఆలస్యం కావడానికి దారితీసింది. ఒయాసిస్ జననీ యాత్ర ద్వారా, సంతానోత్పత్తి శాస్త్రంలో తాజా పురోగతితో చిన్న చిన్న కమ్యూనిటీలకు కూడా నిపుణుల సంతానోత్పత్తి సంరక్షణ, పూర్తి సమాచారాన్ని నేరుగా అందించడం ద్వారా పరిస్థితిని మార్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఇది కేవలం చికిత్స గురించి మాత్రమే కాదు- ఇది ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, మాతృత్వా నికి వెళ్ళే ప్రయాణంలో జంటలకు బలమైన మద్దతును అందించడం, ఇవన్నీ నిజంగా సైన్స్‌పై ఆధారపడి పనిచేసే వారి చేతిలో ఉంటుందని నమ్మకంగా ఉండాలి." ఒయాసిస్ ఫెర్టిలిటీ యొక్క రీజనల్ మెడికల్ హెడ్ & ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట సుజాత వెల్లంకి మాట్లాడుతూ, " సంతానోత్పత్తి లోపం అనేది ఇకపై కేవలం వైద్య సమస్య మాత్రమే కాదు- ఇది పెరుగుతున్న జీవనశైలి సమస్యగా ఉన్నది. ఆలస్యంగా సంతానోత్పత్తి, ఒత్తిడితో పిసిఒడితో ముడిపడి ఉన్న కేసులు పెరుగుతున్నవి, తొందరగా నిర్ధారించడం చాలా ముఖ్యం. ఒయాసిస్ జననీ యాత్ర ద్వారా, మేము నిపుణుల సంరక్షణ, అధు నాతన సంతానోత్పత్తి పరిష్కారాలను చిన్న చిన్న కమ్యూనిటీల ముంగిటకు తీసుకువస్తున్నాము, తల్లిదండ్రులు కావాలనే వారికి సకాలంలో మద్దతు, ఆశను అందిస్తున్నాము. అవగాహనను అవకాశంతో కలపడం ద్వారా, వ్యక్తు లు వారి పునరుత్పత్తి ఆరోగ్యం గురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం కల్పించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ ప్రయత్నం అందుబాటులో ఉన్న, సైన్స్-ఆధారిత సంరక్షణకు ఒయాసిస్ ఫెర్టిలిటీ వారి నిబద్ధతను నొక్కి చెబుతుంది. 100,000 కంటే ఎక్కువ ఆరోగ్యకరమైన పిల్లలతో, మేము అధునాతన ప్రసూతి వయస్సుతో సహా అనేక రకాల సంతానోత్పత్తి సవాళ్లను అధిగమించాం. సిపిపిఎ- ఐవిఎం వంటి కొత్త పరిష్కారాలతో, కష్టమైన సందర్భాల్లో కూడా మేము అధిక విజయ రేటును అందించాము. మీరు ఇప్పుడు లేదా తరువాత శిశువు కోసం ప్లాన్ చేస్తున్నారా, ఆలస్యం చేయవద్దు-ముందుగా అవగాహన పొంది చర్య తీసుకోవడం ముఖ్యం. ఒయాసిస్ ఫెర్టిలిటీ వద్ద గుడ్ హ్యాండ్స్ ఆఫ్ సైన్స్ ద్వారా, మీ మాతృత్వ కల ఒక దారి దొరుకుతుంది. ఈ ప్రయాణమూ ఆశతో మొదలయ్యే జననీ యాత్రలో చేరండి.

# ఈ సెట్‌లో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌కు అత్యుత్తమ ర్యాంకులు

## 25 లోపు 11 ర్యాంకులు, 100 లోపు 52 ర్యాంకులు

















**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మూడు సం.ల పాలిటెక్నిక్ సాంకేతిక విద్య అనంతరం నేరుగా ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలోకి ప్రవేశం పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అర్హత పరీక్ష ఈసీఈటీ (ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) -2025 ఫలితాలను ది:15-05-2025 న ప్రకటించగా, ఈ ఫలితాలలో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులు మొత్తం 100 లోపు 52 ర్యాంకులు సాధించారు. ఈ విద్యార్థులందరూ కూడా గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ నిర్వహించిన ప్రత్యేక ఈసెట్ శిక్షణా కార్యక్రమంలోనే తర్ఫీదు పొందడం విశేషం. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ "మా కళాశాల విద్యార్థులు ఈసీఈటీలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం ఆనందకరం. విద్యార్థులు అత్యంత పట్టుదలతో, కష్టపడి తమ భవిష్యత్తును ఉన్నతంగా నిర్మించుకోవాలన్న ఆశతో మా పాలిటెక్నిక్ లో మేము నిర్వహించిన తరగతులకు హాజరయ్యారని, ఇది మా బోధనా నియమావళికి, ప్రాక్టికల్ శిక్షణ విధానానికి అద్దం పడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.







ర్యాంకులు సాధించిన వారిలో 25 లోపు ఏఐయంయల్ విభాగానికి చెందిన మేక మహేష్‌కు స్టేట్ 6 వ ర్యాంకు, కంప్యూటర్ విభాగానికి చెందిన కె.సారధి కుమార్ కు 9, బి.అఖిల్ కు 11, జె.సహస్ర కు 12, ఎమ్.ఎస్.ఎన్.మహేశ్వరీ కు 15, టి.బాల కౌశిక్ కు 18, కె.రమ్య శ్రీ కు 23 వ ర్యాంకులు, ఈసీఈ విభాగానికి చెందిన పి.అరవింద్ కు 17, జి.వెంకట సాయి కు 22, పి.శివ తేజ కు 24 వ ర్యాంకులు & మెకానికల్ విభాగానికి చెందిన డి.మణికంఠ కు 22 వ స్టేట్ ర్యాంకులు వచ్చాయని, అదేవిధంగా వందలోపు కంప్యూటర్(సీయంఈ) బ్రాంచ్ నుండి 21 మంది విద్యార్థులకు, ఈసీఈ బ్రాంచ్ నుండి 12 మంది విద్యార్థులకు, మెకానికల్ బ్రాంచ్ నుండి 10 మంది విద్యార్థులకు, ఈఈఈ బ్రాంచ్ నుండి 4 గురు విద్యార్థులకు, ఏఐయంయల్ బ్రాంచ్ నుండి ముగ్గురు విద్యార్థులకు, సివిల్ బ్రాంచ్ నుండి ఇద్దరు విద్యార్థులకులి ర్యాంకులు వచ్చాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారికీ ప్రత్యేక శిక్షణను అందిచిన మ్యాథ్స్, ఫిజిక్స్ & కెమిస్ట్రీ వివిధ విభాగాల అధ్యాపకులను, విభాగాధిపతులను యాజమాన్య సభ్యులు చైర్మన్ డా.వల్లూరుపల్లి నాగేశ్వర రావు, సెక్రటరీ & కరెస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణరావు, కో -సెక్రటరీ & కరెస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ, ఎక్సుక్యూటివ్ మెంటర్,, ప్రిన్సిపాల్ అభినందించారు.

# జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులకు నేర సమీక్షా





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వినాయుడు అడిషనల్ ఎస్పి ఏఆర్ బి.సత్యనారాయణ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులు సిబ్బంది యొక్క పనితీరు సంతృప్తికరంగా ఉందని, ఇప్పటివరకు రాష్ట్రపతి, ప్రధానమంత్రి, అమిత్ షా, ముఖ్యమంత్రి ఇతర బందోబస్తులను ఎంతో విజయవంతంగా నిర్వహించామని ఇది అందరి సమిష్టి కృషితోనే సాధ్యమైందని తెలిపారు.

**డ్రోన్ కెమెరాలు:** జిల్లావ్యాప్తంగా డ్రోన్ కెమెరాలు యొక్క వినియోగం మరింత పెంచుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, ఆకతాయిలు వేధింపులకు పాల్పడిన, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాటిని కనపడని డేగ కన్ను తో పసిగడుతూ, వారిపై కేసులు నమోదు చేయడమే కాక మీరు ఏ ప్రదేశంలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించిన పోలీసు మిమ్మలను చూస్తుందనే భయాన్ని వారిలో కలిగించాలని తెలిపారు.

**సంఘటన ప్రాంతాల పరిశీలన :** రహదారి ప్రమాదం జరిగిన, హత్య కేసు అయినా, దొంగతనం జరిగిన, సంఘటన ఏదైనా వెనువెంటనే ఆ ప్రదేశాన్ని పరిశీలించి నేరం లేదా ప్రమాదం సంభవించడానికి గల కారణాలను పోలీసు అధికారి అంచనా వేసి త్వరితగతిన పరిష్కారం అందించే దిశగా ప్రణాళికల రూపొందించాలని తెలిపారు

**క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ :** మహిళల, పిల్లల సంబంధిత నేరాల విషయంలో పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ చేయాలని త్వరితగతిన విచారణ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. అదేవిధంగా స్కూల్లు, కాలేజీలో అవేర్నెస్ క్యాంపులు కండక్ట్ చేసి సెల్ఫోన్ వినియోగంలో తగు జాగ్రత్తలు, సైబర్ క్రైమ్ లో విక్టిమ్స్ కాకుండా చూడాలని సూచించారు.

**శక్తి టీం :** మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి టీం బృందాల ద్వారా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మారుమూల ప్రాంతానికి వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరి మొబైల్లో తప్పకుండా శక్తి ఆప్ డౌన్లోడ్ చేసేలా చూడడమే కాక దాని పనితీరును వివరించాలని తెలిపారు. శక్తి యాప్ ద్వారా ఏదైనా ఏదైనా ఫిర్యాదు అందితే స్పందించే సమయం అది తక్కువగా ఉండాలని, వెనువెంటనే బాధితురాలికి అండగా నిలవాలని తెలిపారు. పీజీఆర్ యస్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత. సీ ఎం ఓ, డిప్యూటీ సిఎం, హెచ్ హెచ్ ఎం ఇతర మంత్రివర్యుల ఫేషి నుండి వచ్చిన ఫిర్యాదులను ప్రథమ ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు.

**నేరస్థుల కదలికలపై నిఘా :** జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ పరిధిలో గత నేర చరిత్ర కలిగిన రౌడీషీటర్లు సస్పెక్ట్ షీట్లపై నిరంతర నిఘా ఉంచాలని, వారి యొక్క కదలికలను అంచనా వేస్తూ వారు ఏదైనా నేరానికి పాల్పడుతున్నారేమో అని పరిశీలించాలని తెలిపారు. వారి యొక్క వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేసుకుంటూ క్లోజ్ మోనిటరింగ్ ఉండాలని తెలిపారు.

**గంజాయి :** రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని ఆ కార్యాచరణ ప్రకారం జిల్లాని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. గంజాయి కేసులకు సంబంధించి ఫార్వర్డ్ లింక్, బ్యాక్ వార్డ్ లింకు కనుగొని ముద్దాయిలను అరెస్ట్ చేయాలని సూచించారు. అలాగే నిర్జన ప్రదేశాలు, గంజాయి తాగడానికి ఎక్కువగా అవకాశం ఉండే ప్రాంతాలని గుర్తించి ఆ ప్రదేశాలలో డ్రోన్ బీట్ నిర్వహించాలని సూచించారు.

**దొంగతనాలు :** వేసవి కాలం కావడంతో స్కూల్ పిల్లలకు సెలవుల కారణంగా చాలామంది బంధువుల ఇళ్లకు, విహారయాత్రలకు, తీర్థయాత్రలకు వెళుతూ ఉంటారు. ఇలా తాళం వేసి ఉన్న ఇళ్లను ఎరగా చేసుకొని దొంగతనాలకు పాల్పడే వారి ఆటలు కట్టించేందుకు,మీ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు జరక్కుండా నైట్ బీట్ సంఖ్యను పెంచాలని అదేవిధంగా సిసిఎస్ టీమ్స్ కూడా వారు నైట్ బీట్ పెంచాలని సూచించారు. బీట్ తిరిగే కానిస్టేబుల్స్ వారి వారి ఏరియాల్లో సస్పెక్ట్ షీట్ హోల్డర్లు డి సి షీట్, కేడీషీట్ హోల్డర్ని వెరిఫై చెయ్యాలని వారి కదలికలపై నిఘా పెంచాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరిని ఫింగర్ ప్రింట్ మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ (యంయస్ సీడీ) ద్వారా ప్రతి ఒక్కరి యొక్క ఫింగర్ ప్రింట్ సేకరించి తనిఖీచేయాలని తెలియజేశారు.

**ట్రాఫిక్ - రోడ్ యాక్సిడెంట్స్ :** రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, ప్రమాదాల సంఖ్య తగ్గించడానికి తగు సూచనలు చేశారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాదాలు జరగకుండా సైన్ బోర్డ్స్, బారికేడ్స్ ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే టైం పీరియడ్ గుర్తించి ఆ సమయంలో విజిబుల్ పోలీసింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మధ్యకాలంలో జరిగిన రహదారి ప్రమాదాలను పరిగణలోనికి తీసుకొని ఆ ప్రమాదాలు జరగటానికి గల కారణం, అక్కడ చుట్టుపక్కల పరిస్థితులను అంచనా వేసి ప్రమాదాల నివారణకి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. నిరంతరాయంగా వాహన తనిఖీలు చేపట్టాలి. వాహనదారులు తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు చేపట్టాలి అని తెలిపారు.

**నేరాల నియంత్రణకు చర్యలు:** జిల్లాలో నేరాలను జరగకుండా నియంత్రించడానికి సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని మరి ముఖ్యంగా మతసామరస్యాన్ని దెబ్బతీసేలా కొంతమంది ఆకతాయిలు చేసే చేష్టలకు చెక్ పెట్టాలంటే జన సమూహం అధికంగా ఉన్న ప్రదేశాలు, నేరం జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలు,ప్రార్థన స్థలాలు, దేవాలయాల వద్ద చుట్టుపక్కల ప్రదేశాలు కనబడేలా సీసీ కెమెరాలు అమర్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు.

**సైబర్ క్రైమ్ :** ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ ఎక్కువగా జరుగుతున్నందున జిల్లాలో దీని కొరకు ప్రత్యేక సైబర్ క్రైమ్ టీం ఏర్పాటు చేశారు. సైబర్ క్రైమ్ నివారణకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న సైబర్ క్రైమ్ కేసుల విచారణను త్వరగా ముగించాలని చెప్పారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు అధికారులు నేరస్తులను గుర్తించి అరెస్టు చేయాలి. సైబర్ క్రైమ్ గురించి ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు. నేటి కాలంలో దేశంలో జరుగుతున్న ప్రతి ఒక్క చిన్న సంఘటనను సైబర్ నేరగాళ్లు వారికి అనుగుణంగా మార్చుకొని నేరాలకు తెగబడుతున్నారు. అంతేకాక వృద్ధులు, పదవి విరమణ చెందిన వారిని టార్గెట్ చేసుకొని అధిక మొత్తంలో నగదు కాజేస్తున్నారు. ఇలాంటి నేరాలను కట్టడి చేసేందుకు సమాయత్తమవ్వాలని తెలిపారు.

**అండర్ ఇన్వెస్టిగేషన్ కేసెస్ :** విచారణ ఇంకా పూర్తికాని కేసులలో విచారణను వేగవంతం చేయాలని, విచారణ ముగించిన కేసులలో ఛార్జ్ షీట్ త్వరితగతిన వేసి కోర్టు అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన ట్రైల్స్ కి వచ్చేలా చేయాలని అధికారులకు ప్రత్యేకంగా సూచించారు.

**గ్రామాల సందర్శన:** నేరాలు నియంత్రణకు ముందుగా సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని అందులో భాగంగా ప్రతి పోలీసు అధికారి వారి గ్రామ పరిధిలో పల్లెనిద్రలు చేస్తూ, తమ పరిధిలో కమ్యూనల్, పొలిటికల్ సెన్సిటివ్ ఉన్న గ్రామాలను సందర్శించి అక్కడ ఎటువంటి శాంతి భద్రతల సమస్య ఎదురుకాకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తరచూ నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అలాంటి ప్రాంతాలలో పోలీసు అధికారులు విసిబుల్ పోలీసింగ్ ను పెంచి ముందస్తుగానే నేరాలను నియంత్రించాలి. పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్ లను త్వరితగతిన ఎగ్జిక్యూట్ చేయాలని తెలిపారు. రాజకీయ నాయకులు, ప్రముఖుల యొక్క విగ్రహాల వద్ద భద్రత చర్యలను తీసుకోవాలన్నారు. కృష్ణాజిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చేలా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, పోలీస్ స్టేషన్ ను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటూ, హార్డ్ వర్క్, స్మార్ట్ వర్క్ చేయాలని, ప్రతిరోజు అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి కేసులు పురోగతికి పాటుపడాలని తెలిపారు.

## పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను తగ్గించుకోండి

**పమిడిముక్కల మే 16 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిధిలోని పైడి కొండల పాలెం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం ముందు కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్ వైజర్ బి.ఉష మాట్లాడుతూ బాలికలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను తగ్గించుకోవాలని సూచించారు. రాగి పిండి, మునగాకు, కరివేపాకు, దానిమ్మ, ఖర్జూరం వంటి వాటిని తీసుకోవడం వల్ల రక్తహీనత తగ్గకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ డి.స్రవంతి, అంగన్ వాడి కార్యకర్తలు సిహెచ్.విజయకుమారి, పి.వి. రమణ, ఎస్.రాధా కుమారి, ఎం.సుభాషిణి, ఎస్. విజయనిర్మల, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## పశుపోషకులకు సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ

**రెడ్డిగూడెం, మే 16, మేజర్ న్యూస్:** పశుపోషకులకు తోడుగా కూటమి ప్రభుత్వం ఉందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు, స్థానిక పశు వైద్యశాలలో శుక్రవారం పశుపోషకులకు 50% సబ్సిడీపై దాణాను అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వంలో, పశుపోషకుల భారం తగ్గించేందుకు 50% సబ్సిడీపై పశువుల దాణా సరఫరా చేసే కార్యక్రమం ప్రారంభించబడిందని ఆయన అన్నారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచే పశుపోషకుల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, పశుపోషకుడు బలంగా ఉంటే గ్రామ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. రాష్ట్ర అభివృద్ధికి మూలాధారం పల్లె శక్తే అని ఆయన అన్నారు. పశుసంవర్ధన అభివృద్ధికి, రైతు పశు పోషకుల సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వానిదే నిజమైన పరిపాలన మోడల్ అని ముప్పిడి నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. పశు పోషకులకు పశువుల దాణ అందజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిని డాక్టర్ తులసి, సర్పంచ్ మల్లాది రాణి పశుపోషకులు పాల్గొన్నారు.

## పోషకాలు సమతుల్యంగా వుండే ఆహారం తీసుకోండి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు, గుడ్లవల్లేరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వికాసం వేసవి శిక్షణా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా హాజరైన కిశోర బాలికలను ఉద్దేశించి గుడ్లవల్లేరు మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈపూరి వాణి మాట్లాడుతూ కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఐరన్, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్ వంటి పోషకాలు సమతుల్యంగా వుండే ఆహారం తీసుకోవడం ద్వారా, ఐరన్ అధికంగా ఉండే మాంసం, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవడం ద్వారా రక్తహీనత నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఇ.వాణి, సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ అభినయ్, మహిళా సురక్ష హరీష, వెల్ఫేర్ అసిస్టెంట్ జ్యోతి జయరామ్, అంగన్వాడీ కార్యకర్తలు నాగరాజకుమారి, మంజుల, సునీత, రజని, ధనలక్ష్మి, జయలక్ష్మి, విజయకుమారి, వాణి, మౌనిక, భవాని, ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ చైర్మన్‌గా ఆలపాటి

### హర్షం వ్యక్తంచేసిన"పెన్"



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ ఆలపాటి సురేష్ కుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) ఒకే ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ ఉపాధ్యక్షులు బడే ప్రభాకర్, పెన్ నేతలు సింహాద్రి కృష్ణ ప్రసాద్, తాడి రంగారావు, గరికపాటి శివ, బద్దం సుమలత, టీవీ రంగా రావులు తదితరుల ఆలపాటికి శుభాభినందనలు తెలిపారు.స్వాతంత్ర సమరయోధుల కుటుంబానికి చెందిన ఆలపాటి సురేష్ జర్నలిజం పట్ల చూపిన నిబద్ధతను గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పదవికి నియమించడాన్ని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) సరైన నిర్ణయంగా అభివర్ణించింది. మీడియా అకాడమీ చైర్మన్‌గా ఆలపాటి సురేష్ నియామకం జర్నలిస్టుల అభివృద్ధికి తోడ్పడుతుందని,ఆయన నిష్పక్షపాత ధోరణి, లోతైన అవగాహన మీడియా రంగాన్ని ముందుకు నడిపించగలదని "పెన్"నేతలు అభిలషించారు. చైర్మన్ పదవిని స్వీకరించే ముందు, ఒక యూనియన్‌కు పరిమితమై ఉండకుండా, అందరికీ అంగీకారమైన నేతగా కొనసాగేందుకు సంబంధిత యూనియన్ సభ్యత్వానికి రాజీనామా చేయడం ద్వారా ఆయన తన నిష్పక్షపాతతను నిరూపించినట్లు అవుతుందని పెన్ ప్రతినిధులు పేర్కొన్నారు. మీడియా అకాడమీని వేదికగా తీసుకుని రాష్ట్రంలో జర్నలిజానికి కొత్త దిశ చూపగలిగే శక్తి సామర్థ్యాలు ఆలపాటిలో ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు.




## 20న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

**పెదపారుపూడి మే 16 మేజర్ న్యూస్:** ఈనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ.వీ లక్ష్మణ స్వామి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పెదపారుపూడి చెరువుగట్టు వద్ద ప్రైవేట్ పాఠశాలలో సిఐటియు మండల కార్యదర్శి ఉప్పలపాటి అనూష ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్, స్కీం వర్కర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ స్వామి మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లకు పథకాలు అమలు కావటం లేదని, కనీస వేతనాలు చేయటం లేదన్నారు. కార్మికులను, ఉద్యోగులను మరింత అభద్రత లోకి నెట్టిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని రైతులు, వ్యవసాయ కార్మికులకు కౌలు రైతుల రుణాలు రెండు లక్షల లోపు రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకం 200 రోజులకు, రోజు కూలి 600కు పెంచాలని, కౌలు రైతుల రక్షణకు సమగ్ర చట్టం చేయాలని, కార్మికులకు కనీసం వేతనం 26రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ ప్రసాద్, అబ్రహం, విజయ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అమర జవాన్లకు జోహార్లు.. నందిగామలో తిరంగా ర్యాలీ




**నందిగామ, మే 16, మేజర్ న్యూస్:** ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం శుక్రవారం నాడు నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నుంచి మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు ఆపరేషన్ సింధూర్, విజయవంతం అవడంతో జాతీయ జెండాలను పట్టుకుని అమర జవాన్లకు జోహార్లను తెలియజేస్తూ బోలో స్వతంత్ర భారత్ మాతాకీ జై అంటూ వందేమాతరం నినాదాలతో ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరంగ యాత్ర అమరులకు ఘన నివాళి,ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజలందరికీ గర్వకారణమైన విజయం. దేశ భద్రతను కాపాడేందుకు త్రివిధ దళాల సంకల్పాన్ని ఈ ఆపరేషన్ పునరుద్ఘాటించింది. ఈ అఖండ విజయానికి దేశం మొత్తం సెల్యూట్ చేస్తున్నందున్న, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు సైతం మన సాయుధ దళాలకు సమిష్టిగా కృతజ్ఞతాభినందనలు తెలియజేయాల్సి సమయం ఆసన్నమైంది. ఆపరేషన్ సిందూర్ అఖండ విజయం సాధించడం పట్ల దేశ సాయుధ దళాల శౌర్యం, ధైర్యం, త్యాగాలను గౌరవించడానికి తిరంగ యాత్ర ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే ఒక గొప్ప విజయ యాత్ర. ఈ యాత్ర రాజకీయాలకు పూర్తి అతీతమని, రాష్ట్ర పౌరులందరూ ఈ యాత్రలో భాగస్వాములు కావాలని తెలియజేశారు.

## తిరంగా ర్యాలీకి ఉత్సాహంగా కంచికచర్ల మండల ప్రజలు



**కంచికచర్ల మే 16 మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా సైనికులకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడలో జరపనున్న తిరంగా ర్యాలీ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రభుత్వ విప్, నందిగామ శాననసభ్యురాలు తంగిరాల సౌమ్య ఇచ్చిన పిలుపు మేరకు కంచికచర్ల మండలం నుండి స్వచ్ఛందంగా బస్సులలో ప్రజలు స్వచ్ఛందంగా శుక్రవారం తరలి వెళ్లారు. బస్సులను జెండా ఊపి కంచికచర్ల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు వేమా వెంకటరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నలనాగుల అరుణ, గుత్తా రత్నం,పుల్లగూర బాబు,గుత్తా ఓంకార్,వేమా కిషోర్, కూటమి కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర జై కాపు సేన లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ జై కాపు సేన రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడుగా లంకిశెట్టి బాలాజీ శుక్రవారం మంగళగిరిలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బసవ చినబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలశెట్టి కొండలరావు నియామక ఉత్తర్వులను లంకిశెట్టికి అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర కాపు కార్పొరేషన్ కు తక్షణమే డైరెక్టర్లను నియమించాలని, పెండింగ్లో ఉన్న 2,000 కోట్ల రూపాయలను విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఉప ముఖ్యమంత్రి కొణెదెల పవన్ కళ్యాణ్ ను కోరారు. కాపులకి ఐదు శాతం రిజర్వేషన్ ఇస్తామన్న రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు హామీలను తక్షణమే అమలు చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. కాపు పేదలను చదువుకోవడానికి విద్యా దీవెన అందజేయాలని ప్రతిభ కలిగిన విద్యార్థులకు విదేశీ విద్యకు రుణాలు ఏర్పాటు చేయాలని బాలాజీ కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో, నామినేషన్ పదవులలో కాపులకు జనాభా ప్రాతిపదికపై సీట్లు కేటాయించాలని బాలాజీ కోరారు.రాష్ట్ర స్థాయిలో ఏర్పడిన కమిటీలు జిల్లాల వారీగా మీటింగ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా కాపుల ఐక్యతను మరింత పెంచే దిశగా కృషి చేస్తామని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బసవ చిన్న బాబు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలశెట్టి కొండలరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కాపులు పునాదిరాళ్లు అని అన్నారు. అన్ని పదవులలో కాపులకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 13 జిల్లాలు చెందిన అధ్యక్షులు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం లంకిశెట్టిని పలు జిల్లా కార్యవర్గ సభ్యులు సన్మానించారు.



## నాల్గవ తరగతి ఉద్యోగుల బందరు టౌన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన లోయ ఆంజనేయులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం జిల్లా కోర్టు రోడ్డు లోని ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ హాలులో నిర్వహించిన కార్యవర్గ ఎన్నికలకు బందరు టౌన్ అధ్యక్షులుగాలోయ ఆంజనేయులుకార్యదర్శిగా కె.రాజు కోశాధికారిగా కె. నీలకంఠన్ఉపాధ్యక్షులుగా వి. నాంచారయ్య, బి.రమాదేవి సంయుక్త కార్యదర్శులుగా కె. వెంకటేశ్వరరావు, బి.యస్.యస్. తేజలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .నాల్గవ తరగతి ఉద్యోగులు ఈ నూతన కార్యవర్గం 3 సంవత్సరాలు పాటు కొనసాగుతుందిఈ నూతన కార్యవర్గానికి ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు కె.యస్.యస్.యస్.ఎం.వి.ఆర్.వి ప్రసాద్, సహాయ ఎన్నికల అధికారిగా రాము.ఎన్నికల పర్యవేక్షకులుగా వ్యవహరించిన యస్.వి.కృష్ణారావు అనంతరం కౌన్సిల్ సమావేశం నిర్వహించి గౌరవ అధ్యక్షులు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఉద్యోగులు గౌరవ అధ్యక్షులుగా జీ.రమేష్, కమిటీ సభ్యులుగా డివిఎస్ఎన్ మల్లేశ్వరరావు, ఎన్.నిరీక్షణరావు, ఎన్.తిరుమల నాగరాజులను ఎన్నుకోవడం జరిగింది.

## తిరంగా ర్యాలీకి బయలుదేరిన కూటమి నాయకులు



**నందిగామ, మే 16, మేజర్ న్యూస్ :** పట్టణం నుండి విజయవాడలో జరుగు తిరంగా ర్యాలీకి సంఘీభావంగా నందిగామ నియోజవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారంగా బస్సులో భారీగా బయలుదేరిన తెలుగు మహిళలకు నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి, కూటమి నాయకులు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సులో బయలుదేరిన తెలుగు మహిళలకు కి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వాటర్ బాటిల్స్ సదుపాయాలను ఏర్పాటు చేశారు.

## బండి రామకృష్ణకు అభినందనలు తెలిపిన పండ్ల వర్తక సంఘం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం పండ్ల వర్తక సంఘం అధ్యక్షులు బాసా వాసు ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన బండి రామకృష్ణ నివాసంలో కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా బండి రామకృష్ణను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. బండి రామకృష్ణ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి పండ్ల వర్తక సంఘానికి తన వంతు సహకారం అందిస్తానని, అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## చావా సురేంద్ర బాబుకు ఘన నివాళులు



**నందిగామ, మే 16, మేజర్ న్యూస్:** పట్టణ వాస్తవ్యులు, సీనియర్ ఎల్ఐసి ఏజెంట్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరి వెంకట రమణ మేనమామ చావా సురేంద్ర బాబు దశ దిన కర్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు. శుక్రవారం నాడు నందిగామ కొంగర సదన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని చావా సురేంద్రబాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా లింగాలపాడు వృద్ధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అమ్మి నేని జ్వాలా ప్రసాద్, కొండూరు వెంకటరమణ, కొప్పాకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుడివాడలో తిరంగా యాత్ర

### గుడివాడ ఎంఎల్ఏ వెనిగండ్ల రాము పిలుపు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఉగ్రవాదులకు, పాకిస్థాన్ కు ఆపరేషన్ సింధూర్ ద్వారా గుణపాఠం చెప్పిన భారత త్రివిధ దళాలకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి సంఘీభావంగా మే17 శనివారం సాయంత్రం 4 గంటలకు గుడివాడలో "తిరంగా యాత్ర" నిర్వహణ చేస్తున్నట్లు గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ గుడివాడ నెహ్రూ చౌక్ నుండి బస్టాండ్ మీదుగా కాకర్ల వీధి నెహ్రూ బొమ్మ వరకూ జరిగే "తిరంగా యాత్ర" లో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎంఎల్ఏ రాము కోరారు.

## మహాప్రస్థానానికి గ్రామస్తులు స్వచ్ఛందంగా విరాళాలు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొడాలి గ్రామంలో మన ఊరు- మన బాధ్యతలో భాగంగా కొడాలి గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు కీర్తిశేషులు తుమ్మల రాజేంద్రరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు తుమ్మల రంగారావు మహాప్రస్థానం నిర్మాణానికి రూ 8 లక్షలు విరాళం శుక్రవారం స్వచ్ఛందంగా ప్రకటించడం జరిగింది. అలాగే గ్రామస్తులు స్వచ్ఛందంగా ఈ మహాప్రస్థానానికి విరాళాలు అందిస్తున్నారు. ఈ మహాప్రస్థానం నిర్మించడానికి 20 లక్షల వ్యయం అవుతుందని కొడాలి గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో కొడాలి గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింధూర్ విజయ తిరంగా ర్యాలీ






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దేశంలో పెహల్గం దాడి తర్వాత పాకిస్తాన్ కు, పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద వ్యవస్థకు మన దేశ రక్షణ వ్యవస్థ చాలా గట్టి బుద్ధి చెప్పిన మన కేంద్ర నాయకత్వం భారతదేశ రక్షణ వ్యవస్థ, మన ఆయుధ శక్తిని ప్రపంచానికి పరిచయం చేసిన సందర్భంగా సింధూర్ విజయ ర్యాలీ శుక్రవారం మచిలీపట్నంలో ఉదయం కోనేరు సెంటర్ నుండి బస్టాండ్ వరకు జిల్లా స్థాయిలో ఎన్డీఏ కూటమి సభ్యులందరితో కలిసి జాతీయ పతాకాలు చేతపట్టి తిరంగా ర్యాలీ లో పెద్ద సంఖ్యలో పాల్గొని జై భారత్ భరతమాతకు జై ఉగ్రవాదులను తుది ముట్టించి భారత్ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మన సైనిక సోదరులకు జై జై అంటూ మచిలీపట్నం మారు మోగే విధంగా దేశభక్తులు కూటమి నాయకులు మచిలీ పట్టణ పురవీధుల్లో విజయవంతంగా తిరంగా యాత్ర నిర్వహించారు.

ఈ యాత్రలో నాయకులు గుత్తికొండ రాజబాబు నాయకులు కొనకల్ల జగన్నాధరావు బండి రామకృష్ణ ఇలియాస్ భాష గడ్డం రాజు పంత వెంకట గజేంద్ర రావు చిరువోలు బుచ్చిరాజు మోటమర్రి బాబా ప్రసాద్ గొర్రెపాటి గోపీచంద్ సూరే లక్ష్మీనారాయణ గాంధీ పుప్పాల రాము తుంగల మురళి సుదర్శన్ శేష్ కుమార్ నాగలింగం అయోధ్య రాము పోతిరెడ్డి కృష్ణ కాంత్ తోట రంగనాథ్ చలమల శెట్టి రామకృష్ణ వివిధ సంఘాల నాయకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## తాడేపల్లి ప్రధాన రహదారిని శుభ్రం చేసిన టీడీపీ నేతలు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఘంటసాల మండలంలో శుక్రవారం కురిసిన వర్షానికి మండలంలోని తాడేపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పై పేరుకుపోయిన మట్టిని టీడీపీ నేతలు పరిశుభ్రం చేశారు. ఇటీవల మట్టి ట్రాక్టర్లు తిరగడంతో ప్రధాన రహదారి బురద మయంగా మారిందన.దీం తో వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని గమనించిన టీడీపీ నేతలు నీటితో రహదారి పై ఉన్న బురదను పరిశుభ్రం చేశారు.

## ఆక్సిడేట్ పనులు పటిష్టంగా చేయండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పులిగడ్డ క్యాంప్ బెల్ అక్విడేట్ పనులను నాణ్యత లోపం లేకుండా పటిష్టంగా నిర్వహించాలని వైసీపీ యువనేత గౌతమ్ కోరారు. దివిసీమ ప్రజల జీవనాడి పులిగడ్డ క్యాంప్ బెల్ అక్విడేట్ కు గత కొన్ని రోజులుగా మరమత్తు పనులు జరుగుచుండగా, జరుగుచున్న పనుల పురోగతిని, నాణ్యతను పరిశీలించడానికి శుక్రవారం అక్విడేట్ వద్దకు యువనేత వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘ అధ్యక్షులు వర్రే బసవరావు, అద్దంకి శేషు, రాజనాల తేజ, గల్లా జితేంద్ర, తోపాటు పలువురు పాల్గొన్నారు.

# కక్షి దారులకు వ్యయ ప్రయాసలు ఎంతో తగ్గింది





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో 6వ అదనపు జిల్లా జడ్జి కోర్టును జిల్లా సెషన్స్ జడ్జి గుత్తల గోపీ. 6వ అదనపు జిల్లా జడ్జి పాండురంగారెడ్డి లు ప్రారంభించారు. శుక్రవారం కోర్టు భవన ప్రాంగణంలో ఆరవ అదనపు జడ్జి కోర్టును ప్రారంభించిన జిల్లా జడ్జి గోపి మాట్లాడుతూ కోర్టు వాయిదాల కోసం కక్షిదారులు వందల కిలో మీటర్లు వెళ్లేందుకు పడే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవనిగడ్డలో ఈ కోర్టును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కోర్టు ఏర్పాటు వెనుక న్యాయమూర్తులతో పాటు హైకోర్టు జిల్లా కోర్టు సిబ్బంది అవనిగడ్డ బార్ అసోసియేషన్ సభ్యులు పాత్ర ఎంతో ఉందన్నారు. తీర ప్రాంత ప్రజలు ఈ కోర్టును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

6వ అదనపు జిల్లా జడ్జి పాండురంగారెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొన్ని కేసులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే.అరుణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత వోల్గా, బార్ అసోసి యేషన్ అధ్యక్షులు సనకా రఘురామ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాయపూడి వేణుగోపాలరావు, కోశాధికారి రఘు, ఏ.జి. పి నరహరశెట్టి ఈశ్వరరావుతో పాటు సీనియర్ న్యాయవాదులు మాదివాడ వెంకటకృష్ణారావు, అందే శ్రీరామకృష్ణ మూర్తి, మత్తి వెంకటేశ్వరరావు, పర్చూరి రాఘవేంద్రరావు, గొల్తి గౌరీశంకర్, బడే వెంకట శేషగిరి, బొప్పన సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఇమ్మిడిశెట్టి లక్ష్మీ నారాయణ, చిట్టిప్రోలు ప్రసాద్, వికృతి రామకృష్ణ, చెన్ను నాగమల్లేశ్వరరావు, తోట వీరబాబు, మెంగు నాగార్జున రావు, లోక్ అదాలత్ సభ్యులు కొండవీటి ఈశ్వరరావు తో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## దివిసీమలో సంచలనం అయిన కేసు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నూతనంగా మచిలీపట్నం నుంచి అవనిగడ్డకు షిఫ్ట్ కాబడిన ఆరవ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టును శుక్రవారం కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపి ప్రారంభించిన సందర్భంగా సదరు కోర్టులో మొట్టమొదటి కేసుగా అవనిగడ్డలో సంచలనం సృష్టించిన అవనిగడ్డ ఉపఖజానాలో 1,50,00000 రూపాయల నిధులు దుర్వినియోగం అనే ఆరోపణలు ఎదుర్కొనుచున్న ముద్దాయికి బెయిల్ కోరుచూ సదరు న్యాయమూర్తి పి పాండురంగారెడ్డి బెంచ్ ఎదుట బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన సీనియర్ న్యాయవాది, మాజీ అవనిగడ్డ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## కాట్రా సత్యనారాయణను సన్మానించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ టీం



**నందిగామ, మే 16, మేజర్ న్యూస్:** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ టీమ్ ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్ ఆధ్వర్యంలో రావూరి రమేష్, ఉన్నం హనుమంత్ రావు, గింజుపల్లి రమేష్, న్యాయ వాదులు శాఖమూరి రవి కుమార్, కొనకంచి శ్రీనివాస రావు అదనపు జిల్లా కోర్టు నందిగామ ఏపీపీ గా నియమితులైన కాట్ర సత్యనారాయణ ని శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించారు. 2024 ఎన్నికల సమయంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు అమ్మినేని జ్వాలా ప్రసాద్ ఆధ్వర్యంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్టివ్ టీం గ్రామాల్లో పర్యటించి కూటమి ప్రభుత్వం విజయానికి కృషి చేశారు. ఆ టీం సభ్యుల తో పాటు సత్యనారాయణ కూడా పనిచేశారు. ఈ సందర్భంగా టీం సభ్యులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ తమ టీం సభ్యులకు పదవి రావడం ఆనందంగా ఉందని తెలిపారు.

## తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు మే 16 మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర దిగ్విజయంగా పూర్తి చేసిన సైనిక దళాలకు మద్దతుగా విజయవాడలో జరిగిన తిరంగా ర్యాలీ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులతో కలిసి కుమార్ రాజా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుండి బెంజ్ సర్కిల్ వరకు నిర్వహించిన ఈ తిరంగా ర్యాలీలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనగా కుమార్ రాజా కూడా పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్త్రీల గర్భాశయ సమస్యలకు వ్యక్తిగత పరిశుభ్రత ప్రధాన పాత్ర పోషిస్తుందని ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జ్యోతి కళ్యాణి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మహిళా సాధికారత విభాగం శ్రీ లక్ష్మీ నారాయణ హాస్పిటల్స్ (చెరుకుపల్లి),కళ్యాణి ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఫెర్టిలిటీ క్యాంప్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా . డాక్టర్ జ్యోతి కళ్యాణి (ఎమ్. యస్. ఓ.బి .యస్. ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ ) విద్యార్థులకు స్త్రీలకు ఉండే గర్భాశయ సమస్యలపై అవగాహన కల్పించారు. నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడితో కూడిన విధి నిర్వహణ, కలుషిత ఆహార పదార్థాలు, రసాయనాల వాడకం, జంక్ ఫుడ్ వాడడం,వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన లేకపోవడం ఈ సమస్యలకు కారణం అన్నారు.షుగర్, బిపి, థైరాయిడ్ పరీక్షలు ఉచితంగా చేశారు.అలాగే డాక్టర్ ని కలవడానికి వచ్చిన వారికి సంబంధిత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ డా .ఏ .వీరకుమారి, జువాలజీ లెక్చరర్ డి .నాగమణి,జి. పృధ్విజ, విద్యార్థులు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు. నేటి సమాజానికి ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మహిళా సాధికారత విభాగాన్ని ప్రిన్సిపాల్ డా.డి. ఉమారాణి, అధ్యాపకులు ప్రశంసించారు.

## లోకకళ్యాణార్థం చండీ హోమం



**పెడన మేజర్ న్యూస్ :** దేవాంగ అర్చక పురోహిత సిద్ధాంత బృందం ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం దేశ సస్యశ్యామలం కోసం పట్టణం లో గల 23వ వార్డు లోని బ్రహ్మపురం శ్రీ రామలింగ చౌడేశ్వరి భజన గుడి వద్ద శుక్రవారం చండీ హోమం నిర్వహించామని ఆ బృందం అధ్యక్షుడు ఉట్ల తిరుమల రావు తెలిపారు. ఈ మేరకు తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ బృందం సభ్యులు మాట్లాడుతూ దేశ సరిహద్దులలో ఏర్పడిన యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశ సంరక్షణార్థం ఈ హోమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ హోమానికి సంబంధించిన కార్యక్రమాలలో పెడన, కప్పలదొడ్డి,మల్లవోలు, పోలవరం, చింతగుండపాలెం, చల్లపల్లి ప్రాంతాల లకు చెందిన దేవాంగ అర్చక పురోహిత సిద్ధాంతులు పురోహితులు పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగ చౌడేశ్వరి భజన గుడి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదుర్రు గ్రామ టీడీపీ అధ్యక్షులుగా సైదేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక

- అందరిని కలుపుకుంటూ పార్టీ ప్రతిష్టను కాపాడాలి
- నూతన అధ్యక్షులను కోరిన స్థానిక నేతలు





పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ : కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు మండలం, గుమ్మడిదుర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ఎన్నిక శుక్రవారం మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు మండేపూడి రామ్మోహన్ రావు ఇంటి వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కేయస్ యస్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యకర్తలతో చర్చించి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎన్నిక నిర్వహించడం జరిగింది. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా సామినేని సైదేశ్వరరావుని, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులుగా రాచావుల ఆంజనేయులుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్తగా ఎన్నిక కాబడిన సామినేని సైదేశ్వరరావుని అభినందించి కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ ప్రతిష్టను కాపాడుతూ అందర్నీ కలుపుకొని పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొందూరు శ్రీనివాసరావు, మాజీ యంపీటీసీ, మండేపూడి రామ్మోహన్ రావు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు సామినేని నరసింహారావు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అందరు ఆమోదం తెలియజేశారు.



## ఆపరేషన్ సింధూర్‌కి మద్దతుగా తిరంగ్ యాత్ర ర్యాలీ



### ర్యాలీలో పాల్గొన్న 17వ డివిజన్ కూటమి నేతలు

కృష్ణలంక, మేజర్ న్యూస్ : విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు గద్దె రామమోహన్ ఆదేశాల మేరకు శుక్రవారం రాణి గారి తోట ముని టవర్ వద్దకి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల నాయకులు అందరు కూడా ముని టవర్ వద్దకు నుండి ఎన్టీఆర్ సెంటర్ 17వ డివిజన్ రాణి గారి తోట డౌన్ నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులోని అన్న నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద నివాళులు అర్పించి, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద జరిగే కార్యక్రమానికి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు ఆపరేషన్ సింధూర్ కి పూర్తి మద్దతు తెలియజేస్తూ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుండి బెంజ్ సర్కిల్ వరకు జాతీయ జెండాలతో 'తిరంగ్ యాత్ర ర్యాలీ' జరిగింది. ఈ ర్యాలీ కేంద్ర ప్రభుత్వానికి భారతదేశం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారత మిలటరీ ఫోర్స్ ఆర్మీకు సంఘీభావంగా జరుగుతున్న ఈ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరి, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాని జయప్రదం చేసిన అందరికీ ధన్యవాదాలు, ఈ కార్యక్రమంలో మునికృష్ణ, వేల్పుల శౌరి, ముని పోలిపల్లి, రాయవరపు అశోక్, మొకర అదిబాబు, మూల వెంకటేశ్వరరావు (కొండ), రెవలమడుగు నాగేశ్వరరావు, అవానాపు శ్రీను, వేల్పుల గురవయ్య, మల్లెల కుమారి, కనకాల అప్పలనారయణ, నాగయ్య, వేముల శీను, వేముల శివయ్య, చిన్న, దైదా సురేష్, లంకలపల్లి వెంకటరావు, పడిమెట్ల దుర్గారావు, నాగం కుమారి, కండుబోతు వెంకన్న, రేవులమడుగు మేరీ, శివ, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటి నిలవలు రోడ్లపైన ఉండకుండా చర్యలు






విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : వర్షపు నీటి నిలువలు రోడ్లపై ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవా రం ఉదయం తన పర్యటనలో భాగంగా బెంజ్ సర్కిల్ లయోలా కాలేజ్ పినమినేని పోలికలేని మున్సిపల్ స్టేడియం మొగల్రాజపురం ధర్నా చౌక్ గాంధీ నగర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షపు నీటి నిల్వలు రోడ్ల పైన ఎటు పరిస్థితిలో ఉండరాదని దానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వర్షపు నీరును తొలగిస్తూ డీసిల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో చేయాలని అధికారులను ఆదేశించారు. డీసిల్టింగ్ ప్రక్రియను నిరంతరం జరుగుతూ ఉండాలని, అప్పుడే వర్షం పడినప్పుడు రోడ్లమీద నీటి నీళ్లలో ఉండవన్నారు. తదుపరి ధర్నా చౌక్ వద్దగల అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఆహారంలో నాణ్యత తాగు నీటి సరఫరా పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు తమ తమ అన్న క్యాంటీన్లు పర్య టించే అక్కడున్న లోపాలను గుర్తించి వెంటనే సరి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.షమ్మీ, చీఫ్‌సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్ పాల్గొన్నారు.

## పశువైద్యశాలలో సబ్సిడీ దానా పంపిణీ




కోడూరు మేజర్ న్యూస్: కోడూరు మండలంలో శుక్రవారం మండల పశు వైద్యశాలలో 50% సబ్సిడీ దానా కార్యక్రమాన్ని ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు ప్రారంభించారు. 1110/- విలువగల 50కేజీల దానా కట్ట 50% సబ్సిడి కింద 555/- కే పాడి రైతులకు అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిది గా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వర రావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు మారే గంగయ్య కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పుతబోయిన శ్రీనివాస రావు, కోడూరు మండల పశువైద్యాధికారి డా. యం.డి షఫీ, జయపురం పశు వైద్యాధికారి. గోసాల వెంకటేశ్వరరావు, వి.కొత్తపాలెం పశు వైద్యాధికారి యం.రోహిత్ చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## విద్యార్థులకు పిల్లలు - క్విజ్ అనే అంశంపై అవగాహన

పెదపారుపూడి మేజర్ న్యూస్: వేసవి శిక్షణా తరగతులలో భాగంగా పెదపారుపూడిలోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు "పిల్లలు –క్విజ్" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు యంవియస్ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అభ్యసన పద్ధతులపై కూడా దృష్టి పెట్టాలని, సరైన అభ్యాసన పద్ధతులను ఉపయోగిస్తే, పాఠాలు ఎప్పటికీ గుర్తుంటాయని, తద్వారా పరీక్షల్లో మెరుగైన ఫలితాలు పొందవచ్చు అని వివరించారు. ఇందులో భాగంగా విద్యార్థుల చేత ఒక పాఠాన్ని చదివించి, అందులో నుండి వివిధరకాల ప్రశ్నలను విద్యార్థులచేత అడిగించారు. విద్యార్థులు ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా తమను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తాడేపల్లిలో ధ్వజస్తంభ ప్రతిష్ట



మచిలీపట్నం మేజర్ న్యూస్ : తాడేపల్లి గ్రామంలో శ్రీ సువర్చల సమేత ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా స్వామివారి ఆలయంలో జల దీపం. క్షీరాభి వాసం. శనై ధూపం. దాన్యాధి వాసం. శాంతి హోమం. పూర్ణాహుతి వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చక స్వాములు రొంపిచర్ల వెంకట శేష సుధాకర్. అర్చక యజ్ఞకులు నల్లూరి దాశరథి శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. శుక్రవారం ఉదయం జీవధ్వజ ప్రతిష్టకు భక్తులు పోటెత్తి వచ్చారు.. ఆలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమంలో ప్రజలు భారీగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి కల్యాణంలో గ్రామస్తులు దండమూడి శివ నాగేశ్వరరావు. సురపనేని వెంకట్రావు మైనేని మధుసూదన్ రావు. సూరపనేని సుధాకర్ రావు. లింగినేని రోహిత్తు పుష్మి దంపతులుకళ్యాణంలో పాల్గొనగా గ్రామ గ్రామస్తులు శ్రీరామమూర్తి సూరపనేని ప్రసాదు వీరభద్రరావు మావ కోటేశ్వరరావుతో పాటు సుదూర ప్రాంతాల నుంచి మహిళలు. గ్రామస్తులు పలువురు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సూరపనేని సుబ్రమణ్యం. బుల్లెమ్మల సురపనేని సాంబశివరావు సౌజన్యంతో సూరపనేని రామ్ తాత సురపనేనిరాజేష్ .సూరపనేని నెహ్రూబాలు సురపనేని శ్రీనివాసరావు. సురపనేని సురేంద్ర లఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించరు.



18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999